# నందకిశోర్ వ్యాస్ విజయం ఖాయం



ఆనంద్‌కుమార్ గౌడ్‌తో కలిసి ప్రచారం చేస్తున్న ఎన్నికల ఇన్‌చార్జిలు చలపతిరావు, ఆశిష్ కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు



నందకిశోర్ వ్యాస్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు బెజిని శ్రీనివాస్, యాదగిరి, రమేశ్‌గుప్తా, అశోక్ ముదిరాజ్

అబిడ్స్, నవంబర్ 24 : గోషామహల్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్‌కు ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జిలు చలపతిరావు, ఆశిష్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకులు ఆనంద్‌కుమార్ గౌడ్, ధన్‌రాజ్‌లతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అనేక సంక్షేమ పథకాలు అములు చేశారని తెలిపారు. ఆయా పథకాలతో ప్రజలకు లబ్ధి చేకూరాలని వివరించారు. గోషామహల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఓటు వేయడానికి ప్రజలు సంసిద్ధులై ఉన్నారని, బీఆర్ఎస్ భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కిట్టు, నరేశ్ పాల్గొన్నారు.

### నందకిశోర్ వ్యాస్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

అబిడ్స్, నవంబర్ 24 : ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అమలు చేసిన సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్ విజయానికి దోహదపడతాయని బీఆర్ఎస్ నాయకులు బెజిని శ్రీనివాస్, యాదగిరి, రమేశ్ గుప్తా, అశోక్ ముదిరాజ్ పేర్కొన్నారు. నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం వారు ప్రచారం చేపట్టి అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను గెలుపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తమ పార్టీ అభ్యర్థి విజయం సాధిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి పాటుపడతారన్నారు. ఎప్పటికప్పుడు సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తారన్నారు.

● మంగళ్‌హాట్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి కోలేటి దామోదర్ గుప్తా, మాజీ కార్పొరేటర్ పరమేశ్వరిసింగ్, పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారాన్ని చేపట్టారు. బీఆర్ఎస్ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్‌కు ప్రజల నుంచి రోజురోజుకు స్పందన పెరుగుతుందని, ప్రజలు ఆయనను గెలుపించాలని ముందుకు వస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆనంద్‌సింగ్, బల్‌దీప్‌సింగ్ పాల్గొన్నారు.

## ఇంటింటా బీఆర్ఎస్ ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి కోలేటి దామోదర్ గుప్తా



గోషామహల్ బీఆర్ఎస్ అభ్యర్థి నందు బిలాల్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ దత్తాత్రేయ నగర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన వక్ఫ్ బోర్డ్ మాజీ సభ్యుడు, అడ్వకేట్ వహీద్ అహ్మద్ **- కార్వాన్, నవంబర్ 24**



గోషామహల్ బీఆర్ఎస్ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్‌ను గెలుపించేందుకు ప్రజలు సంసిద్ధులై ఉన్నారని బీఆర్ఎస్ నాయకులు నందు కుమార్ అన్నారు. జాంబాగ్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. నందుకుమార్ మాట్లాడుతూ ప్రస్తుత బీజేపీ అభ్యర్థికి ప్రజల్లో ఉన్న వ్యతిరేక తమ పార్టీ అభ్యర్థి విజయానికి దోహదపడుతుందని తెలిపారు. సీఎం కేసీఆర్ చేపడుతున్న పథకాలను ప్రజలకు వివరించి ఘన విజయం సాధిస్తామన్నారు. **- అబిడ్స్, నవంబర్ 24**



గోషామహల్ కాంగ్రెస్ అభ్యర్థి మొగిలి సునీత శుక్రవారం రాంకోఠి తదితర ప్రాంతాల్లో ప్రచార ం నిర్వహించారు. పదేండ్లలో రాజాసింగ్ చేసిన అభివృద్ధి ఏమీ లేదని ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో నాయకులు చంద్రమోహన్, మాజిద్ పాల్గొన్నారు. **- సుల్తాన్‌బజార్, నవంబర్ 24**



గోషామహల్ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థి టి. రాజాసింగ్ ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని చేపట్టారు. నాయకులు డి. గోపాల్, జి. నరసింహతో కలిసి ఇంటింటికి వెళ్లి తన విజయానికి పాటుపడాలని కోరారు. ఇప్పటికే కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేట్టామని, మరోసారి గెలిపిస్తే అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం పాటుపడతానన్నారు. **- అబిడ్స్, నవంబర్ 24**

## బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయం



లోద్ క్షత్రియ సమాజ్ ప్రతినిధులు నివాసాలకు మాజీ కార్పొరేటర్ పరమేశ్వరీ సింగ్, ఆనంద్‌సింగ్‌లతో కలిసి వెళ్లి మద్దతు కూడగడుతున్న దామోదర్ గుప్తా

అబిడ్స్, నవంబర్ 24 :రాష్ట్రంలోని గ్రామ గ్రామాన అభివృద్ధి జరుగుతుంటే గోషామహల్ నియోజకవర్గంలో మాత్రం అభివృద్ధి నిలిచిపోయిందని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి కోలేటి దామోదర్ గుప్తా అన్నారు. మంగళ్‌హాట్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మాజీ కార్పొరేటర్ పరమేశ్వరీసింగ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆనంద్‌సింగ్‌తో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. లోద్ క్షత్రియ సదర్ పంచాయతీ కమిటీ ప్రతినిధుల నివాసాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలిసి ఓటర్లను అభ్యర్థించారు. దామోదర్ గుప్తా మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి తిరుగులేని ఆదరణ ఉన్నదని, మరోసారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. గోషామహల్ నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్‌ను గెలుపిస్తే ఆయన ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి పాటుపడతారని తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారని చెప్పారు. మాజీ కార్పొరేటర్ పరమేశ్వరీసింగ్ మాట్లాడుతూ నందకిశోర్ వ్యాస్ భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆనంద్ సింగ్, బూడిద రాజేందర్, బుజ్జి, బల్‌దీప్‌సింగ్, రాజేందర్‌సింగ్, తుల్జారాం సింగ్ పాల్గొన్నారు.


## కాంగ్రెస్‌ను నమ్మితే.. కర్నాటక గతే



మాట్లాడుతున్న నాంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి ఆనంద్‌కుమార్ గౌడ్

సుల్తాన్‌బజార్, నవంబర్ 24 : కాంగ్రెస్, బీజేపీల మోసపూరిత మాటలను నమ్మి కర్నాటక తరహాలో మోసపోవద్దని నాంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సీహెచ్ ఆనంద్‌కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం విజయనగర్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆంధ్రాబ్యాంకు చౌరస్తాలో పబ్లిక్ మీటింగ్ నిర్వహించారు. కేవలం ఓటు బ్యాంకు కోసమే కాంగ్రెస్, బీజేపీ పార్టీలు హామీలను గుప్పిస్తున్నాయని అన్నారు. సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టీఐ మాజీ సభ్యులు మహమ్మద్ అమీర్, సీనియర్ నాయకులు సి.సంజయ్, పార్టీ కోఆర్డినేటర్ ప్రదీప్‌అగర్వాల్, డివిజన్ అధ్యక్షుడు గోప అభిషేక్ రాజ్, సిద్దిఖీ, ఇక్బాల్ అలీ, సాగర్, రాజిరెడ్డి, పవన్, ప్రియాంక గౌడ్ పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న కూచిపూడి నాట్యప్రదర్శన



సంచలనా స్కూల్ ఆఫ్ డ్యాన్స్ అకాడమీ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నాట్య కరిష్యామి కార్యక్రమాన్ని శిల్పకళా వేదికపై నిర్వహించారు. మొదటగా సంచలనా స్కూల్ ఆఫ్ డ్యాన్స్ ఫౌండర్ డైరెక్టర్ పద్మాకల్యాణ్, సుశీలా రాజ్, రాజు పట్టం జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రదర్శనను ప్రారంభించారు. సంచాలనా స్కూల్ బాచుపల్లి బ్రాంచ్ గురు మధుసూదన్ శిష్య బృందంచే వినాయక స్తోత్రంతో మొదలైన కార్యక్రమంలో 150 మంది కళాకారులు అలరించారు. సంగీత నాటక్ అకాడమీ అవార్డు గ్రహీత ఎమినెంట్ కూచిపూడి నృత్యగురువు పసుమర్తి రామలింగ శాస్త్రికి సన్మానించారు. పద్మాకల్యాణ్ మాట్లాడుతూ.. సంచలనా స్కూల్ ప్రారంభించి 40 వసంతాలు పూరైన సందర్భంగా కూచిపూడి నృత్య కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. **- రవీంద్రభారతి, నవంబర్ 24**

## సేవారత్న పురస్కార్-2023కు హైకోర్టు న్యాయవాది శాంసన్ ఎన్నిక



అబిడ్స్, నవంబర్ 24 : 35 ఏండ్లుగా న్యాయ వృత్తిలో కృషి చేస్తున్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది సీహెచ్ శాంసన్ సేవారత్న పురస్కార్–2023కు ఎంపిక చేసినట్లు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎం.రాజ్ నారాయణ ముదిరాజ్ తెలిపారు. 2000 ం నుంచి 2004 వరకు హైకోర్టు ప్రభుత్వ ప్లీడరుగా, పంజాబ్ నేషనల్ బ్యాంకు లీగల్ అడ్వైజర్, ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్‌గా 2005 నుంచి 2008 వరకు కొనసాగారు. 2017 నుంచి ఇప్పటి వరకు బీహెచ్‌ఈఎల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా సేవలందిస్తున్నారు. నిరుపేదలకు ఉచిత న్యాయ సలహాలు ఇచ్చి చట్టం పట్ల హక్కులపై అవగాహన కల్పిస్తున్నారు. ఈనెల 25న అబిడ్స్ బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు జరిగే జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శాంసన్‌కు అవార్డు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ న్యాయమూర్తులు జస్టిస్ వామన్‌రావు, జస్టిస్ జి. చంద్రయ్య, జస్టిస్ పి.ఎస్. నారాయణ, జస్టిస్ ఎ. రాజశేఖర్‌రెడ్డి, జస్టిస్ ఎం. వెంకటేశ్వర్‌రెడ్డిలను సన్మానిస్తున్నట్లు డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్ తెలిపారు.